# సుభాషితములు

"నేను బౌద్ధమతమునకు గాని క్యాథోలిక్ మతమునకు గాని చెందను. నేను సత్యమునకు చెందుదును, మరియు నేను సత్యమును బోధించుదును. నీవు దానిని బౌద్ధ మతముగాని, క్యాథోలిక్ మతముగాని, తావో మతమునకు గాని మరి ఏమైనా నీకిష్టము వచ్చినట్లు అనవచ్చును. నేను అన్ని మతములకు సుస్వాగతము చెప్పుచున్నాను."

*సద్గురువు శ్రీ చెంగ్ హాయ్ గారు*

"మనము అంతర్ శాంతి పొందిన పిదప వేరే ప్రతి వస్తువు పొందగలము. ప్రతి తృప్తి, ప్రతి ప్రాపంచిక మరియు స్వర్గీయ వాంఛల సాఫల్యత దైవసామ్రాజ్యము నుండి వచ్చును-- మనలోని శాశ్వత శాంతి, శాశ్వత జ్ఞానము, మరియు మనయొక్క దైవ శక్తి కనుగొనుట. ఒక వేళ మనము ఇవి పొందనిచో, మన దగ్గర ఎంత డబ్బు, ఎంత శక్తి లేక ఎంత పెద్ద పదవి ఉన్నను, మనకు తృప్తి లభించదు."

*సత్గురువు శ్రీ చెంగ్ హాయ్ గారు*

" మన యొక్క బోధ ఏమిటంటే మనము ఈ ప్రపంచములో ఏమిచేయవలయునో, అది చేయవలయును, మరియు హృదయపూర్వకముగ చేయవలయును. బాధ్యత వహించి ప్రతి రోజు ధ్యాన్నము చేయవలయును. నీకు ఎక్కువ విజ్ఞానము, ఎక్కువ వివేకము, ఎక్కువ శాంతి, నీవు స్వసేవ మరియు ప్రపంచ సేవ చేయుటకు లభించును. నీలో నీయొక్క మంచితనము ఉన్నదని నీవు మరువవద్దు. నీ శరీరములో దేవుడు నివసించుచున్నాడని నీవు మరువ వద్దు. నీయొక్క హృదయములో దేవుడున్నాడని నీవు మరువవద్దు".

*సద్గురువు శ్రీ చెంగ్ హాయ్ గారు*

# ఉపోద్ఘాతము

మానవుల ఆధ్యాత్మిక ఉద్ధరణయే కేవల సంకల్పము గల అరుదైన మహానుభావులు, యుగయుగాలుగా మానవులను దర్శించుచునే యున్నారు. ఏసు క్రీస్తు ఈ దర్శనమునకు వచ్చిన వారిలో ఒకరు. అలాగే శాక్యముని బుద్ధుడు మరియు మొహమ్మద్ కూడా. ఈ ముగ్గురు మనకు బాగా తెలిసినవారు. కాని మనకు పేర్లు తెలియని వారు ఇంకా ఎందరో కలరు. కొంతమంది బహిరంగముగా భోధించిరి, కాని వీరు కొంత మందికే తెలియును. మరియు కొందరు పేరు తెలియని వారుగా ఉండిపోయిరి. ఈ మహానుభావులు రకరకాల దెశములలో రకరకాల కాలములయందు, రకరకాల పేర్లతో పిలువబడిరి. వారు ఈ విధముగా పరిచయమైనారు: గురువు, అవతార పురుషుడు, అంతర్ కాంతిని కలిగియున్న వాడు, రక్షకుడు, మెస్సయ్య( ఏసుక్రీస్తు), దైవమాత, వార్తాహరుడు, నివసించు పావన పురుషుడు, మరియు ఇతర పేర్లు. వాళ్ళు మనకు ఈ క్రింద చెప్పునది ఇచ్చుటకు వచ్చిరి: వెలుతురు కలుగజేయుట, మోక్షము, తన్నుతాను తెలిసికొనుట, విమోచనము, లేక ధ్యానము. వాడిన పదములు రకరకాలుగా యుండవచ్చును. కాని వీటి సారాంశము అంతయు ఒకే అర్థము.

పూర్వకాలపు పవిత్ర మహానుభావుల వలె, ప్రస్తుతము కూడ దైవిక మూలమునుండి మహానుభావులు ఇచ్చటికి దర్శనమునకు వచ్చి అదే ఆధ్యాత్మిక గొప్ప ధనముతో, నియమ పవిత్రతతో, మరియు మానవులను ఉద్ధరించు శక్తితో ఈ రోజు కూడా మనతో యున్నారు. కాని చాలా తక్కువ మందికి వారి ఉనికి తెలియును. వారిలో ఒకరు సద్గురు శ్రీ చింగ్ హాయ్ గారు.

సద్గురు శ్రీ చింగ్ హాయ్ గారు సజీవ పావన పురిషిణి యని భహుదూరమునుండి గుర్తు పట్టుట అసంభావితము. ఆమె ఒక స్త్రీ.చాలా బౌద్ధ మతస్తులు మరియు ఇతరులు పురాణ కథ అనుసారము ఒక స్త్రీ బుద్ధుడు కాలేదని నమ్ముచున్నారు. ఆమె ఏసియా వంశ పరంపరి; మరియు చాలా పశ్చిమ ప్రజలు వారిని రక్షించు వారి రూపురేఖలు, వారి వలెనే ఉండవలెనని ఎదిరిచూచుచున్నారు. అయినప్పటికిని, రకరకాల మతములనుండి, యావత్ ప్రపంచమునుండి వచ్చిన మనము కొందరము ఆమెను తెలిసికొని, ఆమె భోధనలను అనుసరించి, ఆమె యెవ్వరో మరియు ఎటువంటి మనిషో తెలిసికొంటిమి. మీరు ఇది తెలిసికోవాలంటె, మనస్సు విశాలత మరియు హృదయ నిష్కాపట్యత అవసరము. ఇది నీయొక్క శ్రద్ధ మరియు వ్యవధి కూడా తీసికొనును. కాని వేరు ఏది కాదు.

మానవులు చాలావరకు వాళ్ళ వ్యవధిని బ్రతుకు తెరువు కొరకు మరియు శారీరిక అవసరముల కొరకు వినియోగించెదరు. మనము మన ప్రియమైన వారి యొక్కయు మరియు మన యొక్కయు జీవితములు అయినంత సౌకర్యదాయకముగా ఉండుటకు పని చేయుదుము. ఎప్పుడైతె కాలము అనుమతి ఇచ్చునో, మనము మన శ్రద్ధను రాజకీయములకు, ఆటల పోటీలకు, టీ.వీ కి మరియు నూతనముగా జరుగు విశయములకు, వినియోగించెదము. ఎవరైతె దైవికమైన అంతర్ సంభంధము కలిగియుండి, ప్రేమగల శక్తిని అనుభవించిరో, వారికి ఈ జీవితానికి దీనికంటె ఇంకా ఎక్కువ అర్థము కలదని తెలియును. ఈ శుభవార్తలు బహుదూరము వరకు తెలియక పోవడము జాలికరమయిన విశయము. అన్ని జీవిత పోరాటములకు పరిష్కారము, మన అంతరంగములో మౌనముగా కూర్చుండి, వేచియుండుటయే. స్వర్గము ఒక శ్వాస దూరములో ఉన్నదని మనకు తెలియును. మనము మన వివేకముతో గూడిన మనస్సును భాధపెట్టి తప్పు చేసినచో, మనము మననే క్షమించవలయును. చూచినదానిని చూచుచు, తెలిసినదానిని తెలిసికొనుచు, మనము మౌనముగా యుండుట చాలా కష్టము.

సద్గురువు శ్రీ చింగ్ హాయ్ గారి యొక్క శిష్యులుగా మరియు ఆమె యొక్క పద్ధతిని(క్వాన్ ఇన్ పద్ధతి) అనుసరించు అభ్యాసకులుగా, మేము ఈ ప్రవేశ పుస్తకమును మీకు సమర్పించుచు, ఇది మీకు దైవిక సఫలమునకు నీ స్వంత అనుభవములకు దగ్గరగా చేర్చునని మాయొక్క అభిలాశ. ఎటులైనను, ఇది గురువు ద్వారా నైన కావచ్చును లేక వేరే ఇతర విధముగా నైన కావచ్చును.

గురువు శ్రీ చింగ్ హాయ్ గారి ధ్యాన్న అభ్యాస ప్రాముఖ్యత గురించి అంతర్ ధ్యాన్నము గురించి మరియు ప్రార్థన గురించి బోధించును. మనము ఈ జీవితములో నిజమైన సంతోషముతో ఉండవలయునన్న, మనము మన స్వంత అంతర్ దైవిక ఉనికిని తప్పక కనుగొనువలయునని ఆమె వివరించుచున్నది. అంతర్ వెలుతురును పొందుట ఒక రహస్యము గాదు మరియు అందుబాటులో లేనిది కాదని ఆమె చెప్పుచున్నది. ఎవరైతే సమాజమును వదులుదురో వారు పొందగలరు. మనలో దైవిక ఉనికిని మేలు కొల్పుటయే ఆమె యొక్క పని; మనము మామూలు బ్రతుకులు బ్రతకవచ్చును. గురువు శ్రీ చింగ్ హాయ్ గారు ఈ క్రింద వ్రాసిన విధముగా వివరించుచున్నది: ఇది ఈ మాదిరిగా ఉన్నది. మనకందరికి సత్యముతెలియును. కాని మనము కేవలము మరచిపోయినాము. కావున అప్పుడప్పుడు ఎవరో ఒకరు వచ్చి మన జీవిత ధ్యేయము ఏమిటో గుర్తు చేయవలెను; మనము సత్యమును ఎందుకు కనుగొనవలయును? మనము ఎందుకు ధ్యాన్యాభ్యాసము చేయవలయును? మనము ఎందుకు దేవునిని లేక బుద్ధుడిని లేక మనమనుకొను విశ్వములోని గొప్పశక్తిని నమ్మవలయును. ఆమె ఎవ్వరిని కూడా

ఆమెను అనుసరించుమని అడుగదు. కాని ఆమె తనయొక్క అంతర్ వెలుతురును ప్రసాదించును. దాని వలన ఇతరులు వారియొక్క కడపటివిమోచనము పొందగలుగుదురు.

ఈ చిన్న పుస్తకము సద్గురువు శ్రీ చింగ్ హాయ్ గారి యొక్క బోధనల ప్రవేశము. ఇందులో గల ఉపన్యాసములు, అభిప్రాయములు,దృష్టాంతములు ఆమె మాట్లాడినవే అని దయతో గమనించండి; రికార్డ్ చేసి, నకలు చేసి, కొన్ని సార్లు ఇతర భాషల నుండి అనువాదము చేసి మరియి ప్రకటనమునకు సవరించబడ్డది. మీరు ఆది ఆడియో లెక విడియో టేపులను వినవలెనని మేము సిఫారసు చేయుచున్నాము. వ్రాసిన పదములకంటె, మీకు వాటివలన ఆమె ఉనికి యొక్క చాల విలువైన అనుభవములు మీరు పొందగలరు. బహుశ, ఆమెను వ్యక్తిగతముగా చూచుటయె, ముఖ్యమైన సంపూర్ణ అనుభవము.

కొంత మందికి గురువు శ్రీ చింగ్ హాయ్ గారు, వారికి తల్లి, మరి కొంత మందికి ఆమె వారి తండ్రి మరి ఇతరులకు ఆమె ప్రియమైనది. కనీసము, ఆమె ఈ ప్రపంచములో అరుదుగా దొరకే చాల మంచి స్నేహితురాలు. ఆమె ఇక్కడ మనకు ఇవ్వడానికి ఉన్నది గాని, తీసికోవడానికి కాదు. ఆమె భోధనలకు గాని, సహాయమునకు గాని,లేక ఉపదేశమునకు గాని ఏవిధమైన డబ్బు తీసికోదు. ఆమె మీ దగ్గరినుండి తీసుకునేదల్లా మీ బాధ, మీ దుఃఖము మరియు మీ వేదన; కాని కేవలము మీకు ఈ పద్ధతి (క్వాన్ యిన్ పద్ధతి) కావలసియుంటేనే!